

10 YEAR ANNIVERSARY 2014 - 2024

# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

మంగళవారం 17 డిసెంబర్ 2024 పేజీలు 8



దోభీఘాట్‌కి కేటాయించిన మొగుళ్ళచెరువులో కబ్జాలు ఇక్కడే..

- కుత్బుల్లాపూర్ మండలం చింతల్ బగత్‌సింగ్ నగర్ దోభీఘాట్ స్థలాన్ని బై నెంబర్‌లతో ఆక్రమణ..
- ధోభీఘాట్ స్థలాన్ని చదును చేసి, నిర్మాణాలు చేపడుతున్నా..! రెవెన్యూ చర్యలకు జాప్యం..
- కబ్జా వ్యవహారంలో కొందరు అధికారపార్టీ చోటా మోటా నాయకుల హస్తం ఉన్నట్టు ఆరోపణలు..
- నేడు మొగుళ్ళచెరువులోని దోభీఘాట్‌ను సందర్శించనున్న కుత్బుల్లాపూర్ తహశీల్దార్..
- సర్వే చేసి చర్యలు తీసుకుంటామన్న తహశీల్దార్ రెహమాన్..



దోభీఘాట్ స్థలంలో అక్రమ నిర్మాణాలు..



# రజకుల దోభీఘాట్‌లో..! రాకాసి మూకలు..!!

- తిలాపాపం తలాపిడికెడు అన్న చందంగా ప్రభుత్వ భూమిలో నేతలకు ప్లాట్‌లు..?
- మొగుళ్ళచెరువుగా ఉన్నట్టు లేదు..! దోభీఘాట్‌కి కేటాయించినా ప్రయోజనం లేదు..!



-2లో

కుత్బుల్లాపూర్‌లో "రాచరిక వ్యవస్థ" నేటికీ కొనసాగుతుంది అనడానికి దోభీఘాట్ స్థలం ఆక్రమణ ఒక నిదర్శనం.. అసలు దోభీఘాట్ స్థలం ఎక్కడిది..? మొగుళ్ళచెరువును, బై నెంబర్‌లతో ప్రైవేటు భూమిగా ఎలా మార్చారు..? సుమారు 30 ఎకరాల మొగుళ్ళచెరువును నాటి నుండి నేటివరకు కబ్జాదారుల కబదహస్తాల్లో బందీగా మారింది.. "ఏ ఎండకు ఆ గొడుగు" పట్టే కొందరు నేతల ప్రమేయంతో ప్రభుత్వ ఆస్తులు పరాధీనం అవుతున్నాయి.. ఈ వ్యవహారంలో రెవెన్యూ అధికారుల హస్తం లేకుండా సాధ్యమేనా..? భూ పరిరక్షణకై ప్రత్యేకంగా రూపొందించిన రెవెన్యూ వ్యవస్థలో ఇంత నిర్లక్ష్యమా..? ప్రభుత్వ ఆస్తులు కబ్జాకు గురవుతుంటే, సర్వేకి కాలయాపన చేస్తూ, కబ్జాదారులకి సహకరిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి.. నేతలకు ప్లాట్‌లు పంచుతున్న అసోసియేషన్, కొందరు రజలకులను దూరం పెడుతున్నట్లు విమర్శలు లేకపోలేదు..

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, డిసెంబర్ 16:

## అడిషనల్ కలెక్టర్ ఆదేశాలు..! 227లో కూల్చివేతలు..

### ప్రభుత్వ భూమిలో కంటైనర్‌లు.. అక్రమ కట్టడాలను రెవెన్యూ డిమాలిషన్..



- బహుదూర్‌పల్లి 227 ప్రభుత్వ భూమిలో హైకోర్టు చెప్పిందొకటి..? జరుగుతున్న ప్రచారం ఒకటి..?
- సర్వే నెం.227 ప్రభుత్వ భూమిలో అక్రమ కట్టడాలకి రెవెన్యూ సహకారం లేకుండా సాధ్యమేనా..?
- ఉన్నతాధికారులకి ఫిర్యాదులు అందితేనే..! చర్యలు తీసుకుంటున్న తహశీల్దార్..!బాధ్యత ఏది..?
- సర్కారు స్థలాన్ని సక్రమం చేసుకునేందుకు, చకచకా అక్రమ కట్టడాలు..!
- ఖాళీ స్థలాల ఆక్రమణకై..! ఏర్పాటు చేసిన బౌరంపేట్ రోడ్డులో 227 లో కంటైనర్‌ల తొలగింపు..!
- నోటీసులు ఇచ్చిన సురేందర్ రెడ్డి అక్రమ షెడ్డుపై నవంబర్ 25న పాక్షిక చర్యలతో మమా..
- ఏళ్ళ తరబడి హైకోర్టు పరిధిలో ఉన్న 227 ప్రభుత్వ స్థలంలో హైకోర్టు కీలక నిర్ణయం..
- 2004 నాటి హైకోర్టు ఉత్తర్వులను పరిగణలోకి తీసుకోకుండానే ప్రొసీడింగ్ ఇచ్చారన్న కోర్టు..
- మరోసారి పరిశీలించాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్‌కి తాజాగా 3 నెలల వాయిదాతో హైకోర్టు ఉత్తర్వులు..
- సాయినాథ్ సొసైటీ తమకు అనుకూలంగా వచ్చిందని తప్పుడు ప్రచారంపై అయోమయం..

-3లో

## ప్రభుత్వ భూములు పరిరక్షించండి..

- మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్‌కి ఆకుల సతీష్ ఫిర్యాదు..
- సర్కారు ఆస్తులు కాపాడటంలో అధికారులకి చిత్తశుద్ధి లేదన్న ఆకుల సతీష్..



-4లో

# రజకుల దోభీఘాట్‌లో..! రాకాసి మూకలు..!!






## సర్వేల పేరుతో రెవెన్యూ కాలయాపన..

బగత్‌సింగ్ నగర్‌లో గజం ధర సుమా రూ.70 వేలు పలుకుతుండటంతో..స్థానిక నేతలతో కలిసి రజకులే చక్రం తిప్పుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.. మిగులుభూమికి ప్రహరీగోడ నిర్మించిన రజకులు, కబ్జాలు జరుగుతున్నా అడ్డు కాకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.. ఎవరికి వారు అందినకాడికి దండుకుంటు న్నట్లు అర్ధమవుతుంది..! కుత్బుల్లాపూర్ తహశీల్దార్ నేడు(మంగళవారం) జీహెచ్ఎంసి కమిషనర్‌తో సంబంధిత కబ్జా స్థలాన్ని సందర్శించి పరిశీలించనున్నట్లు తెలిపారు.. దోభీఘాట్ స్థలాలు ఆక్రమణకు గురవుతున్నట్లు తమకు సమాచారం వచ్చిందని, సిబ్బంది వెళ్లి నిర్మాణాలను నిలిపివేసే ప్రయత్నం చేయగా.. కబ్జాదారులు సదరు స్థలం ప్రభుత్వ భూమి కాదని చెప్పడం విశేషం..సర్వే నివేదిక తర్వాత చర్యలు తీసుకుంటామని కాలయాపన చేస్తూ కబ్జాదారులకి పరోక్షంగా సహకరిస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి..

## మొగుళ్ళచెరువు నేటికీ.. ధరణీ వెబ్‌సైట్‌లో స్పష్టంగా కనిపిస్తుంది..

మనం నమ్ముకున్న నేతలు..! ఓటుహక్కుతో ఎంచుకున్న ప్రభుత్వాలు..! చెరువులు కనుమరుగు కావడానికి ప్రధాన కారణంగా చెప్పవచ్చు.. సర్వే నెంబర్ 155 మొగుళ్ళచెరువులో చింతల్ బగత్‌సింగ్ నగర్ ఏర్పడినప్పటి..! సర్వే నెం.154, 148,తో పాటు హెచ్ఎంటీ స్థలంలోనూ మొగుళ్ళచెరువు విస్తరించి ఉన్నట్లు ధరణీ వెబ్‌సైట్ భువన్‌లో వాటర్‌బాడీస్ విస్తరణ స్పష్టంగా కనిపిస్తుంది.. సుమారు మూడు దశాబ్దాలలో, 30 ఎకరాల చెరువును కనుమరుగు చేశారు.. మిగిలిన కొద్దిపాటి చెరువు స్థలాన్ని కూడా గత 15 రోజులుగా కబ్జాలకు పాల్పడుతూ.. పట్టపగలే చెరువు (దోభీఘాట్‌కి కేటాయించిన) స్థలంలో బహిరంగంగానే నిర్మాణాలు చేపట్టడం గమనార్హం.. రజకులకు కేటాయించింది ఇళ్ళ నిర్మాణాలకా..? లేక దోభీఘాట్ కోసమా..? ఓవైపు రజకుల అసోసియేషన్ పెద్దలే కబ్జాదారులుగా మారారా..? ప్రభుత్వం రజకులకు దోభీఘాట్‌కి స్థలం కేటాయింపు ఉద్దేశం ఏంటి..? ఇళ్ళు కట్టుకోమని చెప్పిందా..? బట్టలు ఉతికి ఆరేసుకుని జీవనోపాధి కోసం కేటాయించిందా..? రజకులు ఆర్ధికంగా అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం స్థలం కేటాయిస్తే..! రజకులు ఇళ్ళు నిర్మించుకోగా మిగిలిన స్థలం ఆక్రమణకు గురవుతుంటే.. అడ్డుకోకపోవడానికి కారణం..? రెవెన్యూ అధికారులే తేల్చాలి..



- మొదటి పేజి తరువాయి

కుత్బుల్లాపూర్ మండల పరిధిలోని ప్రభుత్వ భూములకు రక్ష ణలేకుండా పోతుంది.. చింతల్ భగత్‌సింగ్ నగర్‌లో సర్వే నెంబర్ 155 మొగుళ్లచెరువు 29-10 ఎకరాలు ఉండగా..! అందులో 24-10 ఎకరాల స్థలంలో భగత్ సింగ్ నగర్ ఏర్పడింది.. మిగిలిన 02-39 ఎకరాలు స్థానిక రజకులకు దోభీఘాట్ కోసం కేటాయించారు.. రజకులు "గాంధీ వాషర్‌మెన్ కో-ఆపరేటివ్ సొసైటీ" 72 మంది సభ్యులతో అసోసియేషన్‌గా ఏర్పడ్డారు.. తర్వాత మరో 12 మంది సభ్యులను చేర్చుకోగా. మొత్తం 84 మంది సభ్యుల దోభీఘాట్‌కి కేటాయించిన స్థలంలోనే నిబంధనలకు విరుద్ధంగా ఇండ్లను నిర్మించుకున్నారు.. మిగిలిన 29 గుంటల స్థలంచుట్టూ ప్రహరీ నిర్మించారు.. అయినప్పటికీ ఖాళీగా ఉన్న సదరు స్థలంపై కొందరు అధికార పార్టీ

నేతల కన్నుపడింది. అసోసియేషన్ ప్రతినిధులను తమదారిలోకి తెచ్చుకున్న నేతలు సంబంధిత ప్రభుత్వ భూమిని ప్లాట్‌లుగా విభజించిన నేతలు, అసోసియేషన్ సభ్యులను కలుపుకొని "తిలాపాపం తలాపిడికెడు"లా పంచుకుని తింటున్నారని సర్వత్రా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.. ఇందులో చంటిగాళ్ళు లోకల్ అన సినిమా డైలాగ్‌కి అద్దం పడుతూ..! స్థానికంగా పెద్దమనుషులగా చెలామణి అయ్యే కొందరు నాయకులతో పాటు అధికార పార్టీకి చెందిన నేతలు ఉన్నట్లు తెలుస్తుంది.. ఇక్కడ పట్టపగలే, బహిరంగంగానే నిర్మాణాలు చేపడుతుంటే రెవెన్యూ యంత్రాంగం ప్రేక్షక పాత్ర పోషిస్తుంది..





ప్రభుత్వ భూమిలో కంటైనర్ ధ్వంసం..

# అడిషనల్ కలెక్టర్ ఆదేశాలు..!

# 227లో కూల్చివేతలు

## ప్రభుత్వ భూమిలో కంటైనర్‌లు.. అక్రమ కట్టడాలను రెవెన్యూ డిమాలిషన్..

- బహుదూర్‌పల్లి 227 ప్రభుత్వ భూమిలో హైకోర్టు చెప్పిందొకటి..? జరుగుతున్న ప్రచారం ఒకటి..?
- సర్వే నెం.227 ప్రభుత్వ భూమిలో అక్రమ కట్టడాలకి రెవెన్యూ సహకారం లేకుండా సాధ్యమేనా..?
- ఉన్నతాధికారులకి ఫిర్యాదులు అందితేనే..! చర్యలు తీసుకుంటున్న తహశీల్దార్..!బాధ్యత ఏది..?
- సర్కారు స్థలాన్ని సక్రమం చేసుకునేందుకు, చకచకా అక్రమ కట్టడాలు..!
- ఖాళీ స్థలాల ఆక్రమణకై..! ఏర్పాటు చేసిన బౌరంపేట్ రోడ్డులో 227 లో కంటైనర్‌ల తొలగింపు..!
- నోటీసులు ఇచ్చిన సురేందర్ రెడ్డి అక్రమ షెడ్డుపై నవంబర్ 25న పాక్షిక చర్యలతో మమా..
- ఏళ్ళ తరబడి హైకోర్టు పరిధిలో ఉన్న 227 ప్రభుత్వ స్థలంలో హైకోర్టు కీలక నిర్ణయం..
- 2004 నాటి హైకోర్టు ఉత్తర్వులను పరిగణలోకి తీసుకోకుండానే ప్రొసీడింగ్ ఇచ్చారన్న కోర్టు..
- మరోసారి పరిశీలించాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్‌కి తాజాగా 3 నెలల వాయిదాతో హైకోర్టు ఉత్తర్వులు..
- సాయినాథ్ సొసైటీ తమకు అనుకూలంగా వచ్చిందని తప్పుడు ప్రచారంపై అయోమయం..





శుక్రవారం 227 లో కంటైనర్‌ల కూల్చివేతల్లో తహశీల్దార్ మతీన్..





**ముఖ్యంగా బహుదూర్‌పల్లి సర్వే నెంబర్ 227 ప్రభుత్వ భూమిలోని సాయినాథ్ సొసైటీ విషయంలో 2004 నాటి హైకోర్టు ఉత్తర్వులను అనుసరింకుండానే 2009 లో అప్పటి రంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్ జగన్మోహన్ ఐఏఎస్ ప్రొసీడింగ్ ఇచ్చారని..! సొసైటీ సభ్యుల తరపున న్యాయవాది వాదనలు వినిపించడంతో.. తెలంగాణ హైకోర్టు స్పందించింది.. రెస్పాండెంట్-9 ఇచ్చిన ఆధారాలతో ఏకీభవించి 2009 సెప్టెంబర్ 9న జాయింట్ కలెక్టర్ జగన్మోహన్ ఐఏఎస్ ప్రభుత్వ భూమిగా ప్రొసీడింగ్ జారీచేశారని, ఇరవర్గాల వాదనలు వినకుండానే సర్కారు భూమిగా తేల్చారని, వస్తున్న ఆరోపణల నేపథ్యంలో.. రెస్పాడెంట్ -9 ఆధారాలు పక్కనపెట్టి.. 2004 నాటి హైకోర్టు ఉత్తర్వులను మరోసారి పునఃపరిశీలన చేయాలని 3 నెలల వాయిదా ఇస్తూ, మేడ్చల్ జిల్లా కలెక్టర్‌కి ఉన్నత న్యాయస్థానం ఉత్తర్వులు జారీచేసింది.. అయితే సాయినాథ్ సొసైటీ ప్రతినిధులు కొందరు తమకు అనుకూలంగా వచ్చినట్టు ప్రచారం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది..**

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, డిసెంబర్ 16:** బహుదూర్‌పల్లి సర్వే నెంబర్ 227/1 సాయినాథ్ సొసైటీలో పలుచోట్లు వెలసిన అక్రమ కట్టడాలను, అడిషనల్ కలెక్టర్ ఆదేశాలతో, రెవెన్యూ అధికారులు సోమవారం కూల్చివేతలు చేపట్టారు.. హైకోర్టు పరిధిలో ఏళ్ళ తరబడి ఉన్న ప్రభుత్వ భూమి వివాదం పలు మలుపులు తిరుగుతుంది.. ఈ నేపథ్యంలోనే సాయినాథ్ సొసైటీ సభ్యుల గ్రూప్‌లో చెక్కర్లు కొడుతున్న సమాచారం చర్చనీయాంశంగా మారింది.. వ్యవహారంలో కొందరు సభ్యులు అయోమయ స్థితిలో ఉన్నట్టు తెలుస్తోంది.. ఇదిలా ఉండగా తమకు అనుకూలంగా హైకోర్టు తీర్పు వచ్చిందని చెబుతూనే ఎక్కడికక్కడ కంటైనర్‌లతో ప్రభుత్వ స్థలం ఆక్రమించడం..! శాశ్వత కట్టడాలు చేపట్టడంపై, ఓవైపు ఎప్పటికప్పుడు "పెన్ పవర్" దినపత్రికలో వస్తున్న వార్తా కథనాలు.. మరోవైపు ప్రజావాణిలో పలువురు ఫిర్యాదులను మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్, మల్కాజిగిరి ఆర్డీవో దృష్టికి తీసుకెళ్తుండగా సోమవారం అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఆదేశాలతో దుండిగల్ రెవెన్యూ అధికారులు, బహుదూర్‌పల్లి 227 ప్రభుత్వ భూమిలోని అక్రమ నిర్మాణాలు కూల్చివేశారు..

35. It clearly shows that the respondent No.4, without following the orders passed by this Court in W.P.No.22900 of 2004, dated 22.02.2005, passed impugned orders beyond its powers. In view of the same, the respondent No.4 has to strictly follow the orders passed by this Court in the above said Writ Petition and to dispose of the representation of the unofficial respondent No.9, dated 22.12.2004 by giving opportunity to the petitioner-society and its Members and in view of the same the matters are needs to be remanded back for fresh consideration.

36. In view of the above finding, W.P.Nos.20907 and 22662 of 2009 are disposed of by setting aside the impugned Proc.No.E/5365/2001, dated 09.09.2009 and the matter is remanded back to the respondent No.4 with a direction to pass orders basing on the representation filed by the unofficial respondent No.9 dated 22.12.2004, as per the orders passed by the Division Bench of this Court in W.P. No.22900 of 2004 dated 22.02.2005, within three (3) months from the date of receipt of copy of this Order, by giving opportunity to the both sides and both the parties are at liberty to raise all the grounds before the responden[t] No.4. 28





# ప్రభుత్వ భూములు పరిరక్షించండి..

## మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్‌కి ఆకుల సతీష్ ఫిర్యాదు..
## సర్కారు ఆస్తులు కాపాడటంలో అధికారులకి చిత్తశుద్ధి లేదన్న ఆకుల సతీష్..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, డిసెంబర్ 16:** కుత్బుల్లాపూర్ పరిధిలోని బహుదూర్‌పల్లి సర్వేనెంబర్ 227/1 లో ప్రభుత్వ భూమి 153 ఎకరాలుగా రికార్డులు ఉండగా..! ఈ ప్రభుత్వ భూమిలో సాయినాథ్ సొసైటీ ఏర్పాటు చేసుకొని హైకోర్టులో ఎనిమిది కేసులు విచారణ కొనసాగుతున్న ప్రభుత్వ భూమిని..! అప్పటి అడిషనల్ కలెక్టర్ జగన్ మోహన్ ఐఏఎస్ ఇచ్చిన నివేదిక ఆధారంగా.. హైకోర్టులోని ఎనిమిది కేసుల విచారణలో భాగంగా ఇటీవల హైకోర్టు ఉత్తర్వుల్లో ఒక్క సాయినాథ్ సొసైటీకి మాత్రమే జిల్లా కలెక్టర్ నిర్ణయం తీసుకోమని ఆదేశాలు ఇవ్వడంలో, రెవెన్యూ అధికారులు, హైకోర్టుకి సరైన రిపోర్ట్ సమర్పించకనే అంటూ ఆరోపించారు.. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే ప్రభుత్వ భూమిని కాపాడాలని అవసరమైతే హైకోర్టులో అప్పీలు ద్వారనైన కాపాడాలని అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డికి పూర్తి ఆధారాలతో ఆకుల సతీష్ ఫిర్యాదు చేశారు..




## పట్టా భూమిలో పర్మిషన్.. ప్రభుత్వ భూమిలో నిర్మాణం..

సర్వే నెం.233/2 నిజాంపేట్‌లో కాంగ్రెస్ కో ఆప్షన్ కార్పొరేటర్ సర్వే నెంబర్ 283 చూపిస్తూ వెయ్యి గజాల ప్రభుత్వ భూమిలో అనుమతులు తెచ్చుకొని, నిర్మాణంపై అప్పటి కలెక్టర్ అమోయ్ కుమార్ ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం హెచ్ఎండిఏ అధికారులు అనుమతులు రద్దు చేసినప్పటికీ..! కోర్టు పేరుతో స్టే తెచ్చుకొని నిర్మాణం పూర్తవుతున్నా.. నేటికీ సరైన కౌంటర్ ఫైల్ దాఖలు చేసి, ప్రభుత్వ భూమిని 1000 గజాలు కాపాడాలని, ప్రభుత్వ స్థలాన్ని ప్రజా అవసరాలకు వినియోగించాలని అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డికి ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.. ప్రజావాణి నందు అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఫిర్యాదు చేసినవారిలో ఆకుల సతీష్ ,అరుణ్ రావు, ఈశ్వర్ రెడ్డి, మాధవరావు, తదితరులు పాల్గొన్నారు..

## నిజాంపేట్ సర్వే నెంబర్ 233/22 ప్రభుత్వ స్థలం కాపాడండి..

నిజాంపేట్ సర్వేనెంబర్ 233/22 లో 01-28 ఎకరాల ప్రభుత్వ భూమిని గతంలో మున్సిపల్ వైకుంఠధామం కోసం రెవెన్యూ అధికారులు కేటాయించగా.. 2009కి ముందు అక్రమంగా 16 ప్లాట్‌లకి (3200 గజలకు) రెవెన్యూ అధికారులు ఎన్ఓసి ఇచ్చారని ,స్మశాన వాటికలో ఎకరం పైచిలుకు స్థలాన్ని అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం సహకారంతో కబ్జా చేసుకున్న కలువకుంట్ల కన్నారావుపై తక్షణమే చర్యలు తీసుకొని, వైకుంఠధామం స్థలాన్ని కాపాడాలని ఎమ్మార్వోకి ఫిర్యాదు చేసినా..! చర్యలు తీసుకోకపోవడంపై అడిషనల్ కలెక్టర్‌కి పూర్తి ఆధారాలతో ఫిర్యాదు చేసినట్లు సతీష్ తెలిపారు..



# ఘనంగా ఆత్మీయ మిత్రుల అపూర్వ సమ్మేళనం..

## 20 ఏళ్ళ తర్వాత కలిసిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక..

## పేద విద్యార్థులను ఆదుకుందామని తీర్మానం..






**ఆందోల్, పెన్ పవర్,డిసెంబర్ 16:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల "ఆందోలు" 2004బి05 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం సోమవారం మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి శివారులోని ఓ వ్యవసాయ క్షేత్రంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థులందరూ పాల్గొని ఒకరిని ఒకరు కలుసుకుని అలింగనం చేసుకుంటూ పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. గత ఇరవై ఏళ్లలో మృతి చెందిన నలుగురు పూర్వ విద్యార్థులను స్మరించుకుంటూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాల పాటూ మౌనం పాటించి వారికి నివాళులార్పించారు.. ఈ కార్యక్రమనికి పూర్వ విద్యార్థి, సీనియర్ జర్నలిస్ట్ సుగ్రీవుడు ముదిరాజ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులందరు కలిసి ఎవరికి ఏ ఆపద వచ్చిన వారికి ఎల్లప్పుడు ఆదుకునేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. నిరుపేద కుటంబాలకు చెంది విద్యార్థులను ఎంచుకుని చదివించడానికి ఆర్థికంగా ఆదుకుంటామని అన్నారు.. ఈ కార్యక్రమంలో సాయిబాబా,పడిగల శివ , శేఖర్, అనిల్, గంగారాం, నాగరాజు, నరేందర్, సత్యనారాయణ, విజేందర్, శంకర్ గౌడ్, ఇమామ్ అలీ, సాయి, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-2 పరీక్షలు రాస్తుండగా గుండెపోటు... అభ్యర్థిని మూడో అంతస్తు నుంచి మోసుకుంటూ వచ్చిన ఎస్సై

పటాన్‌చెరు డిగ్రీ కాలేజీలో ఘటన

పరీక్ష రాస్తుండగా అస్వస్థత... పోలీసులకు సమాచారమిచ్చిన నిర్వాహకులు

వాహనంలో తీసుకొచ్చి ఆసుపత్రిలో చేర్పించిన ఎస్సై



**హైదరాబాద్ పెన్ పవర్:**గ్రూప్-2 పరీక్ష రాస్తుండగా ఓ అభ్యర్థికి గుండెపోటు వచ్చింది. వెంటనే స్పందించిన ఎస్సై అతనిని ఆసుపత్రిలో చేర్పించాడు. దీంతో ప్రాణాపాయం తప్పింది. పటాన్‌చెరు ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో సంగారెడ్డి జిల్లా పుల్కల్ గ్రామం లక్ష్మీనగర్‌కు చెందిన నగేశ్ గ్రూప్-2 పరీక్షకు హాజరయ్యాడు.

నాలుగో పేపర్ రాస్తుండగా అతడు అస్వస్థతకు గురయ్యాడు. దీంతో నిర్వాహకులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. 108 అంబులెన్స్ వచ్చే వరకు వేచి చూసే పరిస్థితి లేదు. దీంతో అక్కడే ఉన్న ఎస్సై

ఆసిఫ్ మూడో అంతస్తులో ఉన్న నగేశ్‌ను భుజంపై మోసుకుంటూ కిందకు తీసుకువచ్చారు. వాహనంలో ఎక్కించి పటాన్‌చెరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు.

అయితే, అతడికి మూర్ఛ వ్యాధి ఉందని, గుండెపోటు కాకపోవచ్చని వైద్యులు అన్నారు. మెరుగైన వైద్యం కోసం మరో ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు.

## తెలంగాణ అసెంబ్లీలో ఇకపై వారికి నో ఎంట్రీ.. మీడియాపై కూడా ఆంక్షలు!

అసెంబ్లీ ఇన్నర్ లాబీలోకి మాజీ ప్రజాప్రతినిధుల ప్రవేశంపై నిషేధం


మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలకు ఇన్నర్ లాబీలోకి నో ఎంట్రీ అంటూ బోర్డులు

అలాగే అసెంబ్లీ ప్రాంగణంలో ఎలాంటి వీడియో తీయరాదని మీడియాకు ఆదేశాల జారీ




**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ అసెంబ్లీలో సోమవారం నుంచి పలు ఆంక్షలు విధించారు. ఇందులో భాగంగా అసెంబ్లీ ఇన్నర్ లాబీలోకి మాజీ ప్రజాప్రతినిధుల ప్రవేశంపై నిషేధం విధించారు. మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలకు ఇన్నర్ లాబీలోకి నో ఎంట్రీ అంటూ బోర్డులు వెలిశాయి. అలాగే మీడియాపై కూడా పలు ఆంక్షలు విధించారు. అసెంబ్లీ ప్రాంగణంలో ఎలాంటి వీడియో తీయరాదని ఆదేశాలు జారీ చేశారు. కాగా, అసెంబ్లీలో కాంగ్రెస్ సర్కార్ ఆంక్షలు విధించడం పట్ల మాజీ ప్రజాప్రతినిధులు విమర్శలు గుప్పిస్తున్నారు. అసెంబ్లీ చరిత్రలోనే తొలిసారి మాజీ ప్రజాప్రతినిధులకు ఇన్నర్ లాబీలోకి అనుమతించడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## తనకు అవమానం జరిగిందంటూ వస్తున్న వార్తలపై ఇళయరాజా స్పందన



**హైదరాబాద్ పెన్ పవర్:**లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఇళయరాజాకు తమిళనాడులోని ప్రఖ్యాత శ్రీవిల్లిపుత్తూరు ఆండాళ్ ఆలయంలో అవమానం జరిగిందంటూ వార్తలు వచ్చాయి. ఆండాళ్ అమ్మవారిని దర్శించుకునేందుకు ఇళయరాజా గర్భగుడిలోకి వెళుతుండగా, అర్చకులు ఆయనను వెళ్లనివ్వలేదన్నది ఆ వార్తల సారాంశం. దాంతో ఆయన గర్భగుడి బయటినుంచే అమ్మవారి దర్శనం చేసుకుని వచ్చారని ప్రచారం జరిగింది. ఈ వార్తలు సోషల్ మీడియాలో తీవ్ర చర్చకు దారితీశాయి. ఈ నేపథ్యంలో, ఇళయరాజా స్వయంగా స్పందించారు. “నన్ను కేంద్రబిందువుగా చేసుకుని కొందరు తప్పుడు వార్తలు ప్రచారం చేస్తున్నారు. అవన్నీ పుకార్లే. నేను ఎప్పుడూ, ఎక్కడా ఆత్మగౌరవాన్ని వదులుకోను. జరగని విషయాన్ని జరిగినట్టు ప్రచారం చేస్తున్నారు. ఈ పుకార్లను అభిమానులు, ప్రజలు నమ్మవద్దు” అని ఇళయరాజా ఓ ప్రకటనలో స్పష్టం చేశారు.

## నవంబర్‌లో పసిడి దిగుమతుల ఆల్ టైమ్ రికార్డ్

**గత నెలలో 14.8 బిలియన్ డాలర్ల బంగారం దిగుమతులు**

**ఏడాది ప్రాతిదికన 4.85 శాతం క్షీణించిన ఎగుమతులు**

**27 శాతం పెరిగిన భారత్ దిగుమతులు**




**హైదరాబాద్ పెన్ పవర్:**భారత పసిడి దిగుమతులు నవంబర్ నెలలో ఆల్ టైమ్ రికార్డ్ నమోదు చేశాయి. గత నెలలో 14.8 బిలియన్ డాలర్ల దిగుమతులు నమోదయ్యాయి. అదే సమయంలో వాణిజ్య ఎగుమతులు తగ్గగా, దిగుమతులు పెరిగాయి. గత ఏడాది (2023) నవంబర్ నెలతో పోలిస్తే ఎగుమతులు 4.85 శాతం క్షీణించాయి. గత ఏడాది నవంబర్ నెలలో ఎగుమతులు 33.75 బిలియన్ డాలర్లుగా ఉండగా, ఈ ఏడాది నవంబర్ నెలలో 32.11 బిలియన్ డాలర్లకు తగ్గాయి.ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం వాణిజ్య గణాంకాలను విడుదల చేసింది. గత ఏడాది నవంబర్ నెలలో దిగుమతులు 55.06 బిలియన్ డాలర్లుగా ఉండగా, ఈ నవంబర్ నెలలో 27 శాతం పెరిగి 69.95 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి.ఎగుమతులు, దిగుమతుల మధ్య అంతరం కారణంగా వాణిజ్య లోటు 37.84 బిలియన్ డాలర్లకు పెరిగినట్లు కేంద్రం విడుదల చేసిన గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్-నవంబర్ మధ్య కాలంలో ఎగుమతులు 2.17 శాతం పెరిగి 284.31 బిలియన్ డాలర్లకు చేరుకోగా... దిగుమతులు 8.35 శాతం పెరిగి 486.73 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి.

# మహిళలు ఈ పళ్లు తింటే ఎంతో మేలు!

**సరైన పోషకాహారం లేక రక్తహీనతతో బాధపడుతున్నవారు ఎందరో...**

**ముఖ్యంగా స్త్రీలలో రక్త హీనత సమస్య మరింత ఎక్కువ**

**కొన్ని రకాల పళ్లను తరచూ తీసుకుంటే ప్రయోజనం ఉంటుందంటున్న నిపుణులు**



**హైదరాబాద్ పెన్ పవర్:**మన ఆహార అలవాట్లలో చాలా మార్పులు వచ్చాయి. జంక్ ఫుడ్, ప్రాసెస్డ్ ఫుడ్ తినడం ఎక్కువైంది. పైగా ఆల్కాహాల్ వంటి అలవాట్లతో మనం తినే ఆహారం నుంచి పోషకాలు శరీరానికి అందకుండా పోతున్నాయి. దానితో చాలా మందిలో ఐరన్ లోపం ఉంటోంది. ఇది రక్త హీనత సమస్యకు దారి తీస్తోంది. ముఖ్యంగా మహిళల్లో ఈ సమస్య అధికం.

రక్త హీనత కారణంగా శరీరంలో నిస్సత్తువ ఆవహిస్తుంది. రోగ నిరోధక శక్తి తగ్గిపోతుంది. అందువల్ల మనం తీసుకునే ఆహారంలో భాగంగా కొన్ని రకాల పళ్లను చేర్చుకుంటే... ఐరన్ లోపం నుంచి బయటపడొచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఆ వివరాలివిగో...

మల్బరి పళ్లలో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. ముఖ్యంగా మాంసాహారం తీసుకోనివారికి ఇవి ఎక్కువ ప్రయోజనకరం. ప్రతి 100 గ్రాముల మల్బరి పళ్లలో 2.6 మిల్లీగ్రాముల ఐరన్ ఉంటుంది.

రైజిన్స్ (ఎండు ద్రాక్ష)లలో ప్రతి వంద గ్రాములకు 1.9 మిల్లీగ్రాముల ఐరన్ ఉంటుంది. దీనిలోనూ చక్కెరలు ఎక్కువ. అయితే వీటి విషయంలో మధుమేహం వంటివి ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలి.

ప్రతి వంద గ్రాముల ఖర్జూరాలలో 0.9 మిల్లీగ్రాముల ఐరన్ ఉంటుంది. దీనిలో సహజ చక్కెరలు ఎక్కువ. ఉదయం పూట స్నాక్స్ గా తీసుకుంటే బాగుంటుందని నిపుణులు చెబుతున్నారు.

యాపిల్స్ తోనూ ఐరన్ బాగానే అందుతుంది. ప్రతి వందగ్రాములకు 0.5 మిల్లీగ్రాముల ఐరన్ ఉంటుంది.

పుచ్చకాయ (వాటర్ మెలన్)లో ఐరన్ ఎక్కువే. ప్రతి 100 గ్రాముల వాటర్ మెలన్ లో 0.4 మిల్లీగ్రాముల ఐరన్ ఉంటుంది. పైగా శరీరానికి అదనపు పోషకాలు కూడా అందుతాయి.

ప్రతి వంద గ్రాముల దానిమ్మ గింజల్లో 0.3 మిల్లీగ్రాముల ఐరన్ ఉంటుంది. అంతేకాదు విటమిన్ సీ, యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఎక్కువ. ఇవి శరీరం ఐరన్ ను బాగా సంగ్రహించేందుకు తోడ్పడుతాయి.

కివీ పళ్లలోనూ ప్రతి వంద గ్రాములకు 0.3 మిల్లీగ్రాముల ఐరన్ ఉంటుంది. దీనిలో విటమిన్ సీ చాలా ఎక్కువ.

అంజీర్ (ఫిగ్స్)లో ప్రతి వంద గ్రాములకు 0.2 మిల్లీగ్రాముల ఐరన్ ఉంటుంది. దీనిలోని ఫైబర్, ఇతర పోషకాలు శరీరానికి మేలు చేస్తాయి. ఇదే ఎండబెట్టిన అంజీర్ లో ఐరన్ మరింత ఎక్కువగా లభిస్తుంది.


ఎండబెట్టిన (డ్రై) ఆప్రికాట్స్ లో ప్రతి వంద గ్రాములకు 2.7 గ్రాముల ఐరన్ లభిస్తుంది. దీనిలోని యాంటీ ఆక్సిడెంట్లు ఐరన్ శరీరానికి బాగా అందేలా తోడ్పడతాయి.

# తెలంగాణలో ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదల

**మార్చి 5 నుంచి 25వ తేదీ వరకు పరీక్షలు**

**ఫిబ్రవరి 3 నుంచి 22 వరకు ఇంటర్ ప్రాక్టికల్స్**

**జనవరి 29న ఇంటర్ ఎథిక్స్ అండ్ హ్యూమన్ వ్యాల్యూస్ పరీక్ష**





**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణలో ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదలైంది. మార్చి 5వ తేదీ నుంచి 25 వరకు పరీక్షలను నిర్వహించనున్నట్లు తెలంగాణ స్టేట్ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియేట్ ఎడ్యుకేషన్ వెల్లడించింది. ఫిబ్రవరి 3 నుంచి 22 వరకు ఇంటర్ ప్రాక్టికల్స్ ఉంటాయని తెలిపింది.

జనవరి 29న ఇంటర్ ఎథిక్స్ అండ్ హ్యూమన్ వ్యాల్యూస్ పరీక్ష ఉంటుందన్నారు. జనవరి 30న ఎన్విరాన్‌మెంటల్ ఎడ్యుకేషన్ ఎగ్జామినేషన్ ఉంటుందని తెలిపింది.

ఇంటర్ ఫస్టియర్ పరీక్షలు మార్చి 5, 7, 11, 13, 17, 19, 21, 24 తేదీల్లో... ఇంటర్ సెకండియర్ పరీక్షలు మార్చి 6, 10, 12, 15, 18, 20, 22, 25 తేదీల్లో జరగనున్నాయి.

# జమిలి ఎన్నికల బిల్లుపై సందిగ్ధత.. క్లారిటీ ఇవ్వని కేంద్రం.. ఏం జరగనుంది..?

హైదరాబాద్ పెన్ పవర్:జమిలి బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టడంపై సస్పెన్స్ నెలకొంది. లోక్‌సభ బిజినెస్ షెడ్యూల్‌లో ఈ బిల్లు లేకపోవడం ఉత్కంఠ రేపుతోంది. మరి, ఈ సమావేశాల్లోనే బిల్లు ప్రవేశపెడ్తారా? లేక వాయిదా వేస్తారా?.జమిలి ఎన్నికల బిల్లుపై కేంద్రం పునరాలోచన చేస్తున్నట్టు తెలుస్తోంది. సోమవారం లోక్‌సభ బిజినెస్ జాబితా నుంచి జమిలి ఎన్నికలకు సంబంధించిన రెండు బిల్లులను తొలగించడమే ఇందుకు కారణం. వన్‌నేషన్ ..వన్ ఎలక్షన్ బిల్లును సభలో ప్రవేశపెట్టడానికి అంతా రెడీ అయ్యింది. కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్‌వాల్ ఈ బిల్లు పెడతారని కేంద్రం తెలిపింది కానీ.. తాజాగా, రివైజ్డ్ లోక్‌సభ బిజినెస్ జాబితాలో జమిలి ఎన్నికల బిల్లులు మాయమైనట్టు చెబుతున్నారు. ఈ నెల 20తో పార్లమెంటు సమావేశాలు ముగియనున్నాయి. దీంతో ఈ సమావేశాల్లో జమిలి బిల్లును ప్రవేశపెట్టడంపై సందిగ్ధత నెలకొంది. అయితే.. మంగళవారం ఈ బిల్లును ప్రవేశపెట్టే అవకాశం ఉందని పేర్కొంటున్నారు.పార్లమెంట్‌తో రాష్ట్రాల అసెంబ్లీలకు జమిలి ఎన్నికల కోసం రాజ్యాంగంలో కొత్తగా 82ఎ ఆర్టికల్‌ను చేర్చాల్సి



ఉంటుంది. పార్లమెంటు పదవీ కాలంలో మార్పు కోసం..ఆర్టికల్ 83ని, అసెంబ్లీల పదవీ కాలం సవరణకు..ఆర్టికల్ 172ని, ఎన్నికల నిబంధనల రూపకల్పన కోసం పార్లమెంటుకు అధికారం కల్పించే.. ఆర్టికల్ 327ను సవరించాల్సి ఉంటుంది.వాస్తవానికి లోక్‌సభ, అసెంబ్లీలతో పాటే స్థానిక సంస్థల ఎన్నికలనూ నిర్వహించాలని మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని కమిటీ ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల అంశాన్ని కేంద్ర కేబినెట్ పక్కనబెట్టి.. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల కోసం రూపొందించిన రెండు బిల్లులకు ఈ నెల 12న ఆమోదం తెలిపింది.లోక్‌సభలో మూడింట రెండో వంతు ఎంపీల మద్దతు అవసరం జమిలి ఎన్నికల బిల్లు ఆమోదానికి లోక్‌సభలో మూడింట రెండో వంతు ఎంపీల మద్దతు అవసరం.. బిల్లు ఆమోదానికి 361 మంది ఎంపీల మద్దతు అవసరంగా కాగా.. ఎన్డీఏకు 293 మంది ఎంపీల మద్దతు మాత్రమే ఉంది.. ఇండి కూటమికి 235 మంది ఎంపీల బలం ఉంది. వాస్తవానికి బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టిన తరువాత జేపీసీకి పంపిస్తారని ప్రచారం జరిగింది.జమిలి ఎన్నికల బిల్లు ఆమోదం పొంది చట్టంగా మారితే.. లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలకు ఐదేళ్లకు ఒకసారి ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాలి. అప్పటి వరకు అధికారంలో కొనసాగాల్సిన ప్రభుత్వాలు ఏదైనా పరిస్థితుల్లో రద్దయినా? ఆయా అసెంబ్లీలు /లోక్‌సభకు మాత్రమే?ఐదేళ్లలో మిగిలి ఉన్న కాలం కోసమే మధ్యంతర ఎన్నికలు నిర్వహిస్తారు. ఆ గడువు ముగిసిన తర్వాత అన్ని శాసనసభలు, లోక్‌సభతో పాటే ఒకేసారి ఎన్నికలు జరుగుతాయి.

## ప్రముఖ తబలా విద్వాంసుడు ఉస్తాద్ జాకీర్ హుస్సేన్ కన్నుమూత

హైదరాబాద్ పెన్ పవర్: ప్రముఖ తబలా విద్వాంసుడు ఉస్తాద్ జాకీర్ హుస్సేన్(73) కన్నుమూత. అనారోగ్య కారణాలతో అమెరికా, శాన్ ఫ్రాన్సిస్కోలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆయన మరణించినట్లు కుటుంబ సభ్యులు సోమవారం వెల్లడించారు. తీవ్రమైన గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్న హుస్సేన్‌ను అమెరికాలోని శాన్‌ఫ్రాన్సిస్కో ఆసుపత్రిలో చేర్పించారు. గత రెండు వారాలుగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయన పరిస్థితి విషమించడంతో ఐసీయూకి తరలించినట్లు అతని స్నేహితుడు ఫ్లూటిస్ట్ రాకేష్ చౌరాసియా తెలిపారు. ఈ క్రమంలోనే ఇవాళ తెల్లవారుజామున హుస్సేన్ చనిపోయినట్లు తెలిపారు.కాగా, జాకీర్ హుస్సేన్.. ఆరు దశాబ్దాల పాటు సాగిన తన కెరీర్‌లో అనేక మంది ప్రఖ్యాత భారతీయ, అంతర్జాతీయ కళాకారులతో కలిసి పనిచేశారు. తన కెరీర్‌లో మొత్తం నాలుగు గ్రామీ అవార్డులను అందుకున్నారు. ఈ ఏడాది ప్రారంభంలో జరిగిన 66వ గ్రామీ అవార్డుల్లోనే మూడు అవార్డులను ఆయన సొంతం చేసుకున్నారు.

## మలక్ పేట బ్రేయిలి పార్కులో ఘనంగా వికలాంగుల దినోత్సవ వేడుకలు

హైదరాబాద్ పెన్ పవర్: ప్రపంచ వికలాంగుల దినోత్సవం,మాస ఉత్సవాలలో భాగంగా ఫెడ్ ఆధ్వర్యంలో మలక్ పేట లూయిస్ బ్రేయిలి పార్కులో వికలాంగుల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి కేంద్ర సామాజిక న్యాయశాఖ మంత్రి రాందాస్ అత్వాలే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా లూయిస్ బ్రెయిన్ పార్క్ లోని ప్రతిమకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కంప్యూటర్, యోగా, బెయిలీ శిక్షణ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. సందర్భంగా ఆయనకు పలు సంఘాల నాయకులు సికింద్రాబాద్ లో నిర్వహించబడుతున్న అందుల ఉపాధ్యాయ శిక్షణ కేంద్రాన్ని బోయిన్పల్లి లో ఉన్న జాతీయ మానసిక వికలాంగుల సంస్థ లో కలపాలని మంత్రికి విన్నవించారు. అనంతరం కేంద్రమంత్రి మాట్లాడుతూ సాధ్యమైనంత వరకు ఆ సంస్థ శిక్షణ సంస్థను ఎన్ఐబిహెచ్ లో కలిపే ప్రయత్నం చేస్తానన్నారు. అంతేకాకుండా ఫెడ్ ఆధ్వర్యంలో నిర్వహించే అన్ని రకాల కార్యక్రమాలకు తమ వంతు సహకారం అందిస్తానన్నారు. సంస్థ ఎన్నో రకాలుగా వికలాంగులకు ఇతర అన్ని వర్గాలకు సేవ చేయడం అభినందించేదగ్గ విషయం అన్నారు. ఈ వేడుకల్లో పలువురు దివ్యాంగులకు అందులకు చేతి కర్రలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఫెడ్ చైర్మన్ గంగారాం,ప్రదాన కార్యదర్శి చెరుకు నాగభూషణం, వరల్డ్ పద్మశాలి ఫౌండేషన్ గంజి నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలి



జగిత్యాల, పెన్ పవర్::బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అధికారులను ఆదేశించారు.ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని ఎస్పీ తెలిపారు.

## ప్రజావాణి సమస్యలకు సత్వర పరిష్కార మార్గం చూపాలి

### ప్రజావాణి ఫిర్యాదులు 17

### జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

హైదరాబాద్ పెన్ పవర్: ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు సత్వర పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు..సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు,కలెక్టర్ (లోకల్ బాడి) గౌతమ్ రెడ్డి,కలిసి స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 17, ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు..ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్, గౌతమ్ రెడ్డి, ఆర్డీవోలు,మధుసుధను,జీవాకర్ రెడ్డి,కలెక్టరేట్ ఏ.ఓ. హన్మంతరావు, వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఏ జిల్లానూ రద్దు చేయబోవడం లేదు: మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏ జిల్లాను కూడా రద్దు చేయబోదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. శాసనమండలిలో ఆయన మాట్లాడుతూ... ఏ జిల్లాను రద్దు చేయబోమని, అసలు పాత జిల్లాలను రద్దు చేసే ఆలోచనే తమ ప్రభుత్వానికి లేదని వెల్లడించారు.ముఖ్యమంత్రి పలుమార్లు ఢిల్లీకి వెళుతున్నారని, కానీ నిధులు తెచ్చారా? అని బీఆర్ఎస్ నేతలు చేస్తోన్న విమర్శలపై కూడా మంత్రి స్పందించారు. ఏ రాష్ట్ర ప్రభుత్వమైనా కేంద్రం వద్దకు తరచూ నిధుల కోసం వెళ్లడం సాధారణ విషయమేనని, కానీ వెళ్లిన ప్రతిసారీ నిధులు రావని గుర్తించాలన్నారు.తెలంగాణ వచ్చాక పదేళ్లు బీఆర్ఎస్ పాలించిందని, వారి హయాంలో కేంద్రం నుంచి తెలంగాణకు ఎన్ని నిధులు తీసుకువచ్చారో అందరికీ తెలుసని విమర్శించారు. తమది పేదల ప్రభుత్వమన్నారు. పేదల కోసం అనునిత్యం పని చేస్తామన్నారు.

## బోడుప్పల్ కి వచ్చిన టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

**హైదరాబాద్ పెన్ పవర్:**బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి, కాలుకు ఫ్యాచర్ కావడంతో టిపిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా కేసీఆర్ కి రాసిన లేఖపై, బతుకమ్మ విగ్రహం, అల్లు అర్జున్ ఇష్యూ పై అయన హాట్ కామెంట్ చేసారు.

## కారును ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు గర్భిణికి తీవ్ర గాయాలు

**హైదరాబాద్ పెన్ పవర్:**సిద్దిపేట – ప్రజ్ఞాపూర్ రాజీవ్ రహదారి రింగ్ రోడ్డు వద్ద కారును ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. ఘటనలో ఐదుగురికి గాయాలు అయ్యాయి. కారులో ఉన్న గర్భిణికి తీవ్ర గాయాలు అయ్యాయి. 108 ద్వారా క్షతగాత్రులను గజ్వేల్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. .

## టీడీపీ కేంద్ర కార్యాలయంలో ప్రజాదర్బార్

**హైదరాబాద్ పెన్ పవర్:**
టీడీపీ కేంద్ర కార్యాలయంలో మాజీ మంత్రి దేవినేని ఉమా, పార్టీ అధికార ప్రతినిధి, లెదర్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీ పిల్లి మాణిక్యాల రావు, జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి కె. ఎస్. జవహర్ గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు. పలువురు తమ సమస్యలను వారు దరఖాస్తుల రూపంలో నేతలకు అందించారు

## పోలవరం లో చంద్రబాబు పర్యటన

**హైదరాబాద్ పెన్ పవర్:**సోమవారం ఉదయం 12.00 గంటల ప్రాంతంలో పోలవరం ప్రాజెక్ట్ ప్రాంతానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేరుకున్నారు. ముఖ్యమంత్రి కి స్వాగతం పలికిన మంత్రులు , అధికారులు తదితరులు స్వాగతం పలికిన వారిలో రాష్ట్ర జల వనరుల శాఖామంత్రి నిమ్మల రామా నాయుడు, హౌసింగ్ సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. మనోహర్ , ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ , ఎమ్మెల్యే లు చిర్రి బాలరాజు, మిరియాల శిరీష దేవి, మద్దిపాటి వెంకట రాజు, పలువురు ఎమ్మెల్యేలు , జిల్లా కలెక్టర్ లు వెట్రిసెల్వి , పి ప్రశాంతి, ఎస్పి శివ ప్రతాప్ కిషోర్, ఇరిగేషన్ అధికారులు, మెగా కంపనీ ప్రతినిధులు తదితరులు వున్నారు

# రైతుకు బేడీలు వేసిన ఘటనపై సభలో చర్చ జరగాల్సిందే: హరీశ్ రావు

- సమావేశాలు 15 రోజులు నిర్వహించాలని అడిగామన్న హరీశ్ రావు
- లగచర్ల అంశంపై సభలో చర్చించాలని కోరినట్లు చెప్పిన మాజీ మంత్రి
- బీఏసీలో చర్చించకుండా సభలో బిల్లులు పెట్టడంపై అభ్యంతరం వ్యక్తం చేశామన్న హరీశ్ రావు



**హైదరాబాద్ పెన్ పవర్:**బీఏసీ అంటే బిస్కట్ అండ్ చాయ్ సమావేశం కాదని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఎద్దేవా చేశారు. అసెంబ్లీ సమావేశాలను కనీసం 15 రోజులు నిర్వహించాలని తాము బీఏసీలో అడిగామని, కానీ ఎన్ని రోజులు నడుపుతామనే విషయాన్ని ప్రభుత్వం చెప్పలేదని, దీంతో తాము వాకౌట్ చేశామన్నారు. రేపు లగచర్ల అంశంపై అసెంబ్లీలో చర్చకు డిమాండ్ చేసినట్లు చెప్పారు. చర్చ చేపట్టినప్పుడు ఒక రోజు ప్రభుత్వానికి, మరొక రోజు విపక్షానికి అవకాశమివ్వడం సంప్రదాయమన్నారు.
లగచర్ల రైతుకు బేడీలు వేసిన ఘటన చాలా తీవ్రమైనదని తాము బీఏసీలో చెప్పామన్నారు. ఈ అంశంపై చర్చకు అవకాశమివ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. కానీ బీఏసీకి కేవలం సూచన చేసే అధికారం మాత్రమే ఉందని సీఎం వ్యాఖ్యానించడం సరికాదన్నారు. బీఏసీ చెప్పినట్లే సభ నడుస్తుందని తాము చెప్పామన్నారు. హౌస్ కమిటీ ఏర్పాటు చేయాలని బీఏసీలో కోరినట్లు తెలిపారు.బీఏసీలో చర్చించకుండా సభలో బిల్లులు ప్రవేశపెట్టడంపై తాము అభ్యంతరం వ్యక్తం చేశామన్నారు. పుట్టిన రోజులు, పెళ్లిళ్లు ఉన్నాయంటూ సభను వాయిదా వేయడంపై కూడా తాము అభ్యంతరం వ్యక్తం చేశామన్నారు. కౌలు రైతులకు రూ.12 వేల సాయం అందిస్తామని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సభ వెలుపల ప్రకటన చేయడం సరికాదన్నారు. అసెంబ్లీలో ప్రతిరోజు జీరో అవర్ ఉండాలని డిమాండ్ చేసినట్లు చెప్పారు. తమ పార్టీకి ఉన్న సభ్యుల సంఖ్యను బట్టి సభలో మాట్లాడే అవకాశం ఇవ్వాలని కోరినట్లు చెప్పారు.

# రేవంత్ రెడ్డి అన్న తిరుపతి రెడ్డి రాజ్యాంగేతర శక్తిగా వ్యవహరిస్తున్నారు: కేటీఆర్



- అసెంబ్లీలో ప్రభుత్వ తీరును అందరూ గమనిస్తున్నారన్న కేటీఆర్
- రైతుల తరపున పోరాటం చేస్తామని వ్యాఖ్య
- ప్రభుత్వ అరాచకాలను సభలో నిలదీస్తామన్న కేటీఆర్

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్న తిరుపతి రెడ్డి రాజ్యాంగేతర శక్తిగా వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దుయ్యబట్టారు. అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును ప్రజలంతా గమనిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. లగచర్ల రైతులపై ప్రభుత్వం వ్యవహరించిన తీరును శాసనసభలో చర్చించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పట్టుబట్టారు. ఈ క్రమంలో సభ రేపటికి వాయిదా పడింది. దీంతో, శాసనసభ లోపలికి వెళ్లే దారిలో కూర్చొని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ... ముగ్గురు లగచర్ల రైతులు తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక రైతుకు గుండెపోటు వస్తే బేడీలతో ఆసుపత్రికి తీసుకెళ్లారని మండిపడ్డారు. కొడంగల్ నీ జాగీరా? అని రేవంత్ ను ఉద్దేశించి ప్రశ్నించారు. రైతుల తరపున పోరాటం చేస్తామని చెప్పారు.
అదానీతో రేవంత్ దోస్తీని నిలదీయాలనే ఉద్దేశంతో వారి ఫొటోలు ఉన్న టీషర్టులతో వస్తే అసెంబ్లీలోకి వెళ్లనీయలేదని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ అరాచకాలను సభలో నిలదీస్తామని చెప్పారు. రాష్ట్రంలో కొనసాగుతున్నది ప్రజాస్వామ్య ప్రభుత్వమా? అరాచక ప్రభుత్వమా? అని ప్రశ్నించారు.